
# అసమర్థత

—చైతన్య



"ఛీ... ఛీ... అన్నీ పుచ్చు వంకాయలే. కూరగాయలు కొనడం కూడా చేతకాదు మీకు. ఎందుకూ... ఆ పక్కింటి రామనాథాన్ని చూడండి. ఆ జాపీ, మంచివి బేరమాడి మరీ చవగ్గా తెస్తాడు. మీలా దేభ్యం మొహం వేసుకుని వా డెంత అడిగితే అంతా ఇచ్చెయ్యడు.."

పక్క గదిలో ఏదో రాసుకుంటున్న నాకు మా ఆవిడ గొణుగుడు అంత వినిపిస్తూనే ఉంది. ఇది నాకు కొత్తేమీ కాదు. అలవాటుపడిపోయాను. అలాగని బాధపడకుండానూ ఉండలేను. మన ననేది ఒకటి ఏడ్చింది కదా లోపల!

మా ఆవిడ తిట్లన్ని ఒక్కసారి దులిపేసుకుని మరలా పాతాల నోట్స్ రాయడంలో నిమగ్నమైపోయాను. అంత తిట్టినా నాలో చలనం ఏదీ లేకపోయేసరికి మా ఆవిడకి ఉక్రోషం వచ్చినట్టుంది.

"ఇదిగో మిమ్మల్నే! మీకు చేతకాకపోతే మానెయ్యండి. వీథిలో కూరగాయల బండి వాడి దగ్గర నేనే కొనుక్కుంటాను. అంతేగానీ ఇంతంత డబ్బు పోసి, పనికిరానివి మాత్రం తీసుకురాకండి." అల్టిమేటం ఇచ్చేసింది మా ఆవిడ.

దానికీ మౌనమే నా సమాధానం. గబగబా నోట్స్ పూర్తి చేసి "క్యారేజి సర్దావా?" అని అడిగాను.

"ఇంకా వంట పూర్తి కాలేదు. ఈలోగా పచారీ కొట్టుకి వెళ్లి టీపొడి తీసుకురండి. సిస్టటీతో అయిపోయింది." యాభై నోటు నా చేతిలో పెట్టింది. మా ఇంట్లో ఫైనాన్స్ మినిస్టర్ మా ఆవిడే. నా పాకెట్ మనీ కూడా ఆవిడే మంజూరు చెయ్యాలి.

స్కూలుకి టైమవుతోందని హడావుడి పడుతూ గబగబా పచారీ కొట్టుకి నడిచాను. టీ పొడి తీసుకుని యాభై నోటు షాపు వాడి కిచ్చాను. కేష్ బాక్స్‌లో వేసుకోబోతూ ఒకసారి దాన్ని అటూ ఇటూ తిప్పి చూశాడు. ఒకసారి నా వంక ఎగాదిగా చూసి "ఇది మారదండీ, ఇంకోటి ఇవ్వండి" అని తిరిగిచ్చేశాడు.

దాన్ని పరిశీలనగా చూశాను. మడత దగ్గిర పైనా. క్రిందా బాగా చిరిగిపోయింది. బాగా పాతబడిన దవడం చేత వేలాడిపోతోంది.

ఆ నో టిచ్చింది ఈ షాపు వాడే. నిన్న సాయంత్రం కిలో పంచదార కొని పంద కాగితం ఇస్తే, చిరిగిన నోటు, మిగిలిన చిల్లర ఇచ్చాడు. 'ఇది బాగా చిరిగిపోయింది, ఇంకొక టివ్వండి' అని అడిగితే 'ఫరవాలేదు మారుతుంది. మారకపోతే నాకే తిరిగిచ్చెయ్యండి' అన్నాడు. మరి, ఇప్పు డిలా మాట్లాడుతున్నా డేమిటి? మర్చిపోయాడా!

"ఇది నిన్న సాయంత్రం మీరే ఇచ్చారు. ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి." చాలా మర్యాదగా అడిగాను.

"అబ్బే! నే నెప్పు డిచ్చాను? మీరు పొరబడుతున్నారు. పోనీ వేరే నోటులేకపోతే చెప్పండి. అరువు రానుకుని నరు కిస్తాను" అన్నాడు పేద్ద ఉదారుడిలా!

ఒళ్ళు మండిపోయింది నాకు. ఇంత మోసమా! నిలదీసి అడుగుదా మనుకున్నాను. దబాయించేస్తాడు, తను ఇవ్వలేదంటాడు, నేనే చిరిగిన నోటు మార్చడానికి అలా నాటకం ఆడా నంటాడు. అసలే వాడి నోరు పెద్దది. అరచి గొడవ చేశాడంటే అందరూ చేరతారు. ఇదంతా నా కిష్టం ఉండదు. అందుకే మౌనంగా సరకు అక్కడే ఉంచేసి వచ్చేశాను.

చేతు లూపుకుంటూ వస్తున్న నన్ను చూసి మా ఆవిడ "అదేమిటండీ, టీ పొడి ఏదీ?" అని అడిగింది. "నోటు మారలేదు" అని క్లుప్తంగా జరిగింది చెప్పాను. అంతే, భద్రకాళి అవతారం ఎత్తేసింది.

"ఛీ! మీ అంత చేతకాని వాణ్ని నే నెక్కడా చూడలేదు. కనీసం నోటు మార్చడంకూడా తెలీదు. ఇదే నే నయితే వా డిచ్చిన నోటు వాడి మొహానకొట్టి వచ్చును. మని షన్నాకా కొంచెం పౌరుషం ఉండాలండీ..."

ఇంకా ఏదేదో అంటోంది. ఒక్కసారి నా మీద నాకే చిరాకేసింది. "ఛీ! నేను ఎందుకంత అసమర్థుడిలా ప్రవర్తించాను. వాడితో ఎందుకు దెబ్బలాడలేకపోయాను!" నన్ను నేనే తిట్టుకున్నాను.

"ఈ ప్రపంచంలో నా అంత అసమర్థుడు ఎవ్వడూ ఉండడు."

*** *** ***

టైము తొమ్మిదవుతోంది.

ఉదయం జరిగిన రభస పుణ్యమా అని, ఇక ఆ రోజుకి టీ ఎలాగూ లేదు. కాసిన్ని మంచినీళ్ళు తాగి, క్యారేజి పట్టుకుని సైకి లెక్కాను. మా ఆవిడకి వెళ్ళొస్తానని చెప్పి బయలుదేరాను.

'జయ్' మంటూ పక్క నుంచి ఏదో దూసుకుపోతే ఏమిటా అని చూశాను. విశ్వనాథం, నా కొలీగ్! బైక్ మీద విలాసంగా సాగిపోతున్నాడు. 'ఎప్పుడూ లేనిది, ఈ రోజు తొమ్మిదింటికే బయలుదేరాడేమిటి చెప్మా!' అనుకున్నాను. సాధారణంగా అతడు థర్డ్ బెల్ మోగితే గానీ స్కూల్లో అడుగుపెట్టడు.

విశ్వనాథం నేను పనిచేసే స్కూల్లోనే సోషలు, ఇంగ్లీషు చెప్తాడు. ఉదయం పది గంటల వరకూ ఏడెనిమిది బ్యాచ్‌లకి ట్యూషన్ చెప్పి స్కూలుకి బయలుదేరుతాడు. మరలా సాయంత్రం స్కూలు నుంచి రాగానే అయిదారు బ్యాచ్‌లు! జీతానికి రెట్టింపు సంపాదిస్తాడు ట్యూషన్స్ ద్వారా!

బతకనేర్చినవాడు! లేకపోతే సర్వీస్ ప్రారంభమై రెండేళ్ళు తిరక్కుండానే స్కూటరెలా కొనగలడు!

నాకు ట్యూషన్స్ చెప్పడం ఇష్టం ఉండదు. అది చట్టవిరుద్ధం అని నేను నమ్ముతాను. అందుకే ఈ అయిదేళ్ళ సర్వీసు అనంతరం కూడా నేను సైకిలే తొక్కుతున్నాను.

మా ఆవిడ ఎప్పుడూ అనే ఈసడింపు మాటలు గుర్తొచ్చాయి నాకు!

దేనికైనా పెట్టిపుట్టా లంటారు. 'మీ ఆయన లెక్కలు టీచర్ కదా, ట్యూషన్స్ చెప్పుకుని లక్షలు సంపాదించవచ్చే, నీ సంసారాని కేమిటి లోటు' అనే వారు పెళ్ళయిన కొత్తలో మా స్నేహితులు. మీకు అంత తెలివితేట లెక్కడివి? వా ళ్ళిచ్చే గొర్రెతోక జీతానికి అక్కడ గొడ్డు చాకిరి చెయ్యడం, ఇంటి కొచ్చి కాంపోజిషన్ పుస్తకాలు ముందేసుకుని కూర్చోవడం...! పెళ్ళయి ఇంత కాలమైనా ఇంట్లో

## మారిషస్‌లో మహాత్మా గాంధీ

జాతిపిత మహాత్మా గాంధీ కీర్తి ప్రతిష్ఠలు ఖండాంతరాలలో వ్యాపించి ఉన్నాయన్నది జగద్విదితం. మారిషస్ దేశంలో కూడా గాంధీజీని అధికంగా గౌరవిస్తారు. 1969లో గాంధీజీ జన్మించి నూరు సంవత్సరాలైన సందర్భంగా అక్కడి తపాలా శాఖ వారు గాంధీజీ స్మారకార్థం ఆరు తపాలా బిళ్ళలను విడుదల చేశారు. మొదటి తపాలా బిళ్ళపైన లండన్‌లో గాంధీజీ న్యాయశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పటి చిత్రం. ఇంకా 'జులు' విద్రోహం సందర్భంగా జరిగిన కాల్పుల సమయంలో స్ట్రెచర్ పట్టిన గాంధీ, లండన్‌లోని బ్రిటిష ప్రధాని నివాసమైన 10 డౌనింగ్ స్ట్రీట్‌లోని పేదల ప్రతినిధిగా, హింసకు వ్యతిరేకంగా అహింసా మూర్తిగా మూర్తీభవించిన గాంధీజీ చిత్రాలు ఉన్నాయి.

సేకరణ : పల్లాల సుషమ [బలపాల]

ఒక టి.వి. లేదు, ఒక ఫ్రిజ్ లేదు. ఆఖరికి మిక్సీ కూడా లేదు. పప్పు రుబ్బే చాకిరి నాకు తప్పలేదు. అంతా నా ఖర్మ!

ఆ విశ్వనాథం భార్య ఎంత అదృష్టవంతురాలు! కలర్ టి.వి., ఫ్రిజ్, మిక్సీ, అడుగుతీసి అడుగేస్తే కాలికి మట్టంటకుండా ఉండే తివాచీ...

స్కూలు వచ్చేసింది!

మా ఆవిడ సాధింపుల ప్రపంచంలోంచి బయటికి వచ్చాను. సైకిల్ లాక్ చేసి, రిజిస్టర్‌లో సంతకం చేసి స్టాఫ్ రూమ్‌లోకి వెళ్ళాను. పిల్లల యూనిఫాంలు చెక్‌చేసి, అసెంబ్లీ బెల్ మ్రోగగానే అక్కడికి హాజరయ్యాను.

ఇంటర్వెల్‌లో టీ తాగుదా మనిపించింది. క్యాంటీన్‌కి బయలుదేరాను.

"ఎక్కడికి మాస్టారూ బయలుదేరారు?" అడిగారు విశ్వనాథం.

"రండి క్యాంటీన్ కెళ్ళి టీ తాగుదాం." ఆహ్వానించాను.

"ఎందుకండీ! ప్యూన్ గుర్నాథానికి చెప్తే తీసుకురాడూ, మీ రిలా కూర్చోండి." కేకేశాడు.

ప్యూన్స్ చేత స్వంత పనులు చేయించుకోవడం నా కిష్టం ఉండదు. అలా చెప్తే న న్నొక అమాయకపు పక్షిని చూసినట్టు చూస్తాడు. "అలా బయటికి వెళ్తే ఫ్రెష్‌గా ఉంటుందని...." నసిగాను. తనూ బయలుదేరాడు.

"ఇందాకా ఏదో గొడవపడుతున్నారు, సంగతేమిటి?" అడిగాను. ఉదయం తను హెడ్‌మాస్టర్‌తో గొడవపడటం చూశాను.

"ఏముంది! లెసన్ ప్లాన్ రాయలేదని అడుగుతోంది. అసెంబ్లీకి అటెండవలేదని నిలదీస్తోంది. అది చెప్పిందల్లా చేసేస్తామా? నా తడాఖా దానికి తెలీదు. నాతో పెట్టుకుంటే దాన్నేమైనా చెయ్యగలను."

తన పై అధికారిని 'అది' అని సంబోధించడం నాకు చాలా ఆశ్చర్యాన్నీ అసహ్యాన్నీ కలిగించింది. మౌనంగా ఉండిపోయాను.

"అయినా తప్పు దానిది కాదు మాస్టారూ! మీది. లెసన్ ప్లాన్ రాయాలనేది రూ లయితే అయ్యుండవచ్చు. అందరూ రూల్స్ పాటిస్తున్నారా? మీ రెందుకు రాశా రసలు? మీరు రాశారు కాబట్టే మమ్మల్నీ అడుగుతోంది. ఠంచనుగా అరగంట ముందే స్కూలు దగ్గర ఉండటం... ఎక్స్‌ట్రా క్లాసులు తీసుకోవడం... ఇవన్నీ మానాలి మీరు. మరీ అంత నిక్కచ్చిగా ఉంటే చులకనయిపోతాం. కొంచెం నేర్చుకోవాలి మాస్టారూ!"

నవ్వొచ్చింది నాకు. నిన్నగాక మొన్న వచ్చిన ఈ విశ్వనాథం నాకు నీతిపాఠాలు బోధిస్తున్నాడు. ఈ పాఠాలు నాకు రావనే నా భార్య నన్ను అసమర్థుడు అంటోంది!

క్లాసులో ఏమీ చెప్పకుండా, పిల్లల్ని ఇంటికి రప్పించుకుని ట్యూషన్లు చెప్పి అటు జీతం, ఇటు అక్రమ సంపాదన చేసి లక్షలు గడిస్తున్న విశ్వనాథం సమర్థుడు! ట్యూషన్ల పేరుతో పిల్లల విశ్రాంతి సమయాన్నీ తల్లిదండ్రుల సంపాదననీ కొల్లగొట్టడం అన్యాయం అని నమ్మే నేను అసమర్థుణ్ని!

స్కూలుకి గంట ఆలస్యంగా వచ్చి కూడా హాఫ్ లీవ్ పెట్టకుండా 'మానేజ్' చేసి, రిజిస్టర్‌లో సంతకం చేసే విశ్వనాథం సమర్థుడు! వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రతిరోజూ సాయంత్రం ఒక గంట ఎక్స్‌ట్రా క్లాస్ తీసుకునే నేను అసమర్థుణ్ని!

నా కెందుకో ఒక్కసారి చాలా గర్వంగా అనిపించింది. లోకం ఏమనుకుంటే అనుకోగాక నా ప్రవర్తన నా కెంతో సంతృప్తి నిస్తోంది. అది చాలు!

నాది అసమర్థత కాదు, మంచితనం! ఆ మంచితనమే ఈ లోకానికి అసమర్థతగా కనిపిస్తోంది!

*** *** ***

సాయంత్రం అయిదు కావస్తోంది. వడలిన తోటకూర కాడలా మొహం వేలాడేసుకుని సైకిల్ దిగాను. వాకిట్లోనే ఎదురొచ్చింది మా ఆవిడ నవ్వుమొహంతో, చేతిలో టీ కప్పుతో!

ఇది కలా, నిజమా! రోజూ ఈసడింపు మాటలతో, నిరసన చూపులతో స్వాగతం పలికే నా శ్రీమతి, ఈ రోజు ఇంత సుందరంగా స్వాగతం చెప్పిందేమిటి చెప్మా!

"ఏవండీ! 'కల్పనా'లోకి 'వీర మొగుడు' సినిమా వచ్చిందటండీ. ఈ రోజు వెళ్దామండీ" గారంగా అడిగింది.

నా ఆనందం అంతా నీరై పోయింది ఒక్కసారిగా. ఈ దిక్కుమాలిన సినిమాలు నా కసలు గిట్టవు. అర్థం, పర్థంలేని డాన్సులు, పాటలు, పనికిమాలిన చెత్త డైలాగులు! రాను రాను మరీ దిగజారిపోతున్నాయి!

అయినా మా ఆవిడ కోసం వెళ్ళక తప్పదు. ముందు గారంగానే అడిగింది. తర్వాత డిమాండ్ చేస్తుంది. అప్పటికీ అంగీకరించకపోతే రౌద్రరూపం దాలుస్తుంది. ఆ తర్వాత ఇక సంకుల సమరమే! అందుకే ఒకే చేసేశాను.

మేం హాలు దగ్గరికి నడుచుకుంటూ

వెళ్తూండగా దారిలో మోటార్ బైక్ మీద విశ్వనాథం, అతని భార్య కనపడ్డారు. ఆమె గట్టిగా అతని నడుం పట్టుకుని విలాసంగా కూర్చుంది. అతను అఘమేఘాల మీద తేలిపోతూ బైక్ నడుపుతున్నాడు. మమ్మల్ని చూసి ఓ చిరునవ్వు అలవోకగా విసిరిపోయారు. అప్పుడు చూడాలి, మా ఆవిడ మొహం - కందగడ్డలా అయిపోయింది. ఏదో ఉప్పెన ముంచుకు రాబోతోంది! తక్కున టాపిక్ మార్చేశాను.

"అవునూ! ఇంతకీ ఈ సినిమాలో హీరో ఎవరు?"

అంతే, మొదలెట్టింది మా ఆవిడ. ఆ సినిమాలో హీరో గురించీ, ఆ హీరోపై తన అభిమానం గురించీ, అతని బిరుదులు... వగైరా! చచ్చీ చెడి విన్నాను. ఆ టాపిక్ ఎత్తినందుకు నన్ను నేనే తిట్టుకున్నాను.

అదృష్టవశాత్తూ హాలు వచ్చేసింది. మా ఆవిడ వాక్ప్రవాహానికి బ్రేకు పడింది.

హాలు ముందు చూడగానే నా గుండె ఆగినంత పనైంది. విపరీతమైన జనం! టిక్కెట్లు దొరుకుతాయా?!

లైనులో నిలుచున్నాను. క్యూ చాంతాడంత ఉంది. 'లేడీస్ క్యూ చిన్నదిగా ఉంది. నువ్వు కూడా నుంచో' అందా మనుకున్నాను. 'ఛీ ఛీ! అలా క్యూలో నిల్చోవడం నా కసహ్యం. టికెట్లు తీసే డ్యూటీ మగాళ్లదే' అంటుందని నోరు మూసుకుని ఊరుకున్నాను.

బెల్ కొట్టాడు. అంతే, ఒక్కసారిగా తోపిడి మొదలైంది. క్యూ చెదిరిపోయింది. అందరూ గుంపుగా కౌంటర్ దగ్గరికి వెళ్లి తోసుకుని మరీ టిక్కెట్లు తీసేస్తున్నారు. క్యూని ఎవరూ పట్టించుకోవడంలేదు.

అయినా క్యూలో నిలుచున్న వాళ్లకి ఇవ్వకుండా, తర్వాత వచ్చి దౌర్జన్యంగా తీస్తున్న వాళ్లకి ఎందుకిస్తున్నాడు? ఇప్పు డేం చెయ్యాలి?

మా ఆవిడ వంక చూశాను. ఏదో సైగ చేస్తోంది. వాళ్లలాగే నేనూ గుంపులో దూరి టిక్కెట్లు తియ్యాలట!

ముందు కడుగు వేశాను. నాకు కండబలం బాగానే ఉంది. వాళ్లలా దౌర్జన్యంగా తియ్యాలంటే నాకు అసాధ్యం ఏమీ కాదు. కానీ మనసొప్పలేదు. వెన కడుగేశాను.

పోనీ "ఇదెక్కడి న్యాయం! ఇంతమంది క్యూలో నిల్చుంటే అందర్నీ వెనక్కి నెట్టే బలం ఉంది కదా అని దౌర్జన్యంగా తీస్తారా?" అని దెబ్బలాడదా మనుకున్నాను. నోరు పెగల్లేదు. అయోమయంగా నిలబడిపోయాను.

చివరికి అనుకున్నదంతా అయ్యింది. సరిగ్గా నా వంతు వచ్చేసరికి 'దబ్' మని మూసేశాడు కౌంటర్. ఊనూరు మంది ప్రాణం అప్పుడు మా ఆవిడ నా వంక చూసిన చూపు నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనేమో! ఓ చవటని, సన్నాసిని, ఎందుకూ కొరగాని వాజమ్మని చూసినట్టు చూసింది. నా తల భూమిలోకి కూరుకుపోయింది.

నా ఖర్మకాలి అప్పుడే మరొక సంఘటన కూడా జరిగింది.

"అరె! మీకు టికెట్లు దొరకలేదా! క్యూలో నిల్చుంటే ఎలాగండీ బాబూ! డబ్బు లయితే అయినై. బ్లాకులో కొనెయ్యాలి" అని ఓ సానుభూతి డైలాగే వేసి, నాలుగు రెట్ల ధరతో బ్లాకులో కొన్న టిక్కెట్లని పదిలంగా పట్టుకుని ముందుకు సాగిపోయారు విశ్వనాథం దంపదతులు!

మా ఆవిడ మొహం చూశాను. ఏ భావమూ కనిపించలేదు. మౌనంగా ముందుకు నడిచింది. నెమ్మదిగా అనుసరించాను నేను. నా కేదో భయం వేసింది. తుఫాను ముందు ప్రశాంతత కాదు కదా ఇది!

ఇంటికి వెళ్లి తలుపు తీసి మౌనంగా పడక గదిలోకి నడిచింది. అంతే, అప్పుడు బరస్టయింది మా ఆవిడ! తన అభిమాన హీరో సినిమా చూడలేక పోయాననే ఉక్రోషంతో వెక్కి వెక్కి ఏడ్చింది. శాపనార్థాలు పెట్టింది. టిక్కెట్లు తీయడం కూడా చేతకాని వాడినని ఈసడించింది. సామాను చిందరవందర చేసింది. మొత్తం మీద ఊహించిన దానికంటే పెద్ద ప్రళయమే సంభవించింది. చివరికి అలసిపోయి పడుకుంది.

నాకు మాత్రం నిద్రరాలేదు. ఎందు కిలా జరుగుతోంది? ఎక్కడుంది లోపం? అందర్లాగే నేనూ దౌర్జన్యంగా ఎందుకు టిక్కెట్లు తీయలేకపోయాను? పోనీ అలా తీస్తున్న వాళ్లని ఎందుకు ఎదిరించలేకపోయాను. ఉదయం నోటు మార్చలేకపోవడం నా అసమర్థత అనుకున్నాను. మ రిప్పుడు, సినిమా టిక్కెట్లు తీయలేకపోవడం నా అసమర్థతా, మంచితనమా?

నాలో విపరీతమైన సంఘర్షణ బయలుదేరింది. ఎప్పుడూ లేనిది చాలా సీరియస్‌గా ఆలోచించడం ప్రారంభించాను. మన సంతా రకరకాల ప్రశ్నలతోనూ, గజిబిజి ఆలోచనలతోనూ నిండిపోయింది.

అయితే చాలా యాదృచ్ఛికంగా ఆ మర్నాడు రేషన్ షాపు దగ్గర దొరికింది, నా ప్రశ్నలన్నింటికీ సమాధానం!

*** *** ***

రేషన్ షాపువాడు వరసగా ఒకదానిపై ఒకటి పెట్టిన కార్డుల్లోంచి పై వాటిని తీసి రాస్తున్నాడు.



**గొప్పలు !**

వినోద్ : మా నాన్న ఎంత గొప్ప ఈతగాడో తెలుసా? గోదావరిలో దూకి, కృష్ణలో తేలగలడు!

రవి : ఓస్, ఇంతేనా! మా నాన్నయితే సముద్రం ఈ చివర నుండి ఆ చివర వరకు ఒకే రోజులో ఈదేశాడు.

రాజు : ఓహ్! మా నాన్నయితే మా కుండీలో మునిగి ఈత కొడుతూ కొడుతూ కొళాయి నుండి బయటకు వస్తాడు, తెలుసా!

డి. మురళీధర్ [రాయ్‌పూర్]

తర్వాత వచ్చిన వాళ్లు తమ కార్డుని అన్ని కార్డులకీ అడుగున పెడుతున్నారు. అలా సాగిపోతోంది క్రమం!

అప్పు డొచ్చాడు ఒకాయన. తన కార్డుపైన పెట్టాడు. పెద్ద మోతుబరిలా ఉన్నాడు. ఎవరూ ఏమీ మాట్లాడలేదు. షాపు వాడు కూడా వ్యతిరేకించలేదు. బహుశా బాగా పలుకుబడి ఉన్నవాడేమో!

ఆ ముందు కార్డులో ఎంటర్ చెయ్యడం పూర్తికాగానే ఇది తీశాడు డీలరు. అంతే నా ముందున్న ఓ యువకుడు ఆవేశంగా -

"ఆగు! ఆ కార్డు రాయడానికి వీల్లేదు. ఇక్కడింతమంది గంటల తరబడి వెయిట్ చేస్తూంటే, అందరికంటే వెనకొచ్చిన ఆయన కొస్తే మేం ఊరుకుంటామా?" అని నిలదీశాడు.

షాపు వాడికి ఏం చెయ్యాలో తోచలేదు. అవతల పెద్ద మనిషి వచ్చాడు. ఇవతల ఈ కుర్రాడు న్యాయం అడుగుతున్నాడు.

ఈలోగా ఒక రిద్దరు జోక్యం చేసుకున్నారు. "పోనీలేవయ్యా! ఆయన పెద్ద మనిషి. ఆయన కార్డు రాస్తే తప్పేముంది. ఓ అయిదు నిమిషాలు ఆలస్యమవుతుంది. అంతే కదా! ఈమాత్రం దానికి గొడవా" అని సర్దిచెప్ప జూశారు.

ఆ కుర్రాడు అంగీకరించలేదు. "అతను పెద్దమనిషయితే ఎవడిక్కావాలి? పలుకుబడి ఉంటే ఎవడి క్కావాలి? మన వెనుక వచ్చాడు. మన వెనుకే తీసుకోవాలి. అయిదు నిముషాల ఆలస్యమే కదా అంటున్నారు. ఆ కాస్త ఆలస్యమైనా ఎందుకు భరించాలి మనం? ఇతను పోయిన తర్వాత ఇంకొకడు వస్తాడు. ఆ తర్వాత ఇంకో పెద్దమనిషి! ఇలా వెనకొచ్చిన వాళ్లందరికీ ముందిస్తూపోతే ముం దొచ్చిన మన మంతా వెర్రిబాగుల వాళ్లలా ఉండిపోవాలా? చివరికి టైం అయిపోయిందని షాపు మూసేస్తే నోరు మూసుకుని వెళ్లిపోవాలా? దీన్ని మీ రంతా సమర్థిస్తున్నారా?" అని మిగిలిన వాళ్లని ప్రశ్నించాడు. ఫిర్యాదు ఇస్తానని షాపు వాణ్ని బెదిరించాడు.

అప్పుడు వచ్చింది వాళ్లలో కదలిక. అందరూ ముక్తకంఠంతో షాపు వాడిని ప్రశ్నించారు. బెదిరినట్టున్నాడు. ఇక తప్పలేదు. ఆ పెద్దమనిషి కార్డుని అడుక్కి తోసేశాడు.

ఇదంతా మౌనంగా గమనిస్తున్న నాకు ఒక్కసారిగా ఛాతీ ఉప్పొంగింది. ఆ కుర్రాడి వంక ప్రశంసాపూర్వకంగా చూశాను. అచ్చం నే నెలా ఉండా లనుకుంటానో, అలా నా ఆలోచనల ప్రతిరూపంలా ఉన్నా డా కుర్రాడు. నేను చెయ్యాలనుకుని చెయ్యలేకపోయిన పనిని ఆ కుర్రాడు విజయవంతంగా చేశాడు.

ఆ క్షణంలో నా కో సత్యం బోధపడింది!

'అయిదు నిముషాలు కదా' అని సర్దుకుపోయే మధ్యతరగతి మనస్తత్వానికి ప్రతినిధిని నేను. మా అందరిలోనూ ఉన్న జాడ్యం ఒక్కటే! అన్యాయాన్ని ఎదిరించలేని అసమర్థత! అన్యాయానికి పాల్పడని మంచితనం!

అన్యాయాన్ని ఎదిరించలేని మా అసమర్థతని మేము మా మంచితనంగా భావించుకుని సంతృప్తిపడుతున్నాం. అన్యాయానికి పాల్పడలేని మా మంచితనాన్ని లోకం అసమర్థతగా భావిస్తోంది. అలాగని మేం కూడా అన్యాయానికి పాల్పడి 'సమర్థులం' కావడం పరిష్కారమా? కాదు, కానే కాదు! అన్యాయాన్ని ఎదిరించి సమర్థులం కావాలి. నా కళ్లు తెరుచుకున్నాయి! నా ఆలోచనలు చైతన్యవంతమయ్యాయి! నేను మంచివాడినా, అసమర్థుడినా అనే నా సంఘర్షణకి పరిష్కారం దొరికింది.